# ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా చేయాలి.

మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు.



పరకాల అక్టోబర్ 4 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ఏలాంటి తప్పులు లేకుండా చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు ఈ నెల 6 వ తేదీ నుండి మండలం లోని అన్ని గ్రామాలలో ప్రతి కుటుంబం యొక్క పూర్తి వివరాలను సర్వే చేయడానికి గాను జిల్లా కలెక్టర్ గారు 41 ఎన్యుమరేషన్ బ్లాక్ లకు 45 మంది ఎన్యుమరేటర్లను 6 గురు సూపర్వైజర్ లను నియమించారని వారందరికీ ఈ రోజు పరకాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా యంపియస్ఓ కుమారస్వామి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యస్ రమాదేవి ఐసీడీఎస్ సూపర్వైజర్ కే.పుణ్యవతి పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు సీఏలు వీఓలు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు పిల్లలు విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

చట్టాల అవగాహనతో ప్రయోజనాలు
వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన న్యాయ విజ్ఞాన సదస్సు
మైనర్ పిల్లలు వాహనాలను నడపడం చట్టరీత్యా నేరం
వాహనాదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు తప్పనిసరిగా ఉండాలి
త్రిబుల్ రైడింగ్ పాల్పడితే శిక్షలు కఠినంగా ఉంటాయి
బాల కార్మికుల చేత పనులు చేయించడం చట్ట వ్యతిరేకం
-వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక టెక్నాలజీతో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి
- లోక్ అదాలత్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అమలు అవుతున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలి
- మహిళా సమస్యల పరిష్కారం కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకుంటే ఎంతో ప్రయోజనం కలుగుతుంది
- వి.రజని కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ





వనపర్తి నవంబర్ 04(వుదయం ప్రతినిధి):చట్టాల అవగాహనతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతోపాటు పిల్లలు విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మైనర్ పిల్లలు వాహనాలను నడపడం చట్టరీత్యా నేరం, వాహనాదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. త్రిబుల్ రైడింగ్ పాల్పడితే శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు. మైనర్ పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడితే పోక్సో చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయన్నారు. బాల కార్మికుల చేత పనులు చేయించడం చట్ట వ్యతిరేకమన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక టెక్నాలజీతో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అమలు అవుతున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. లోకదాలత్ సేవలకు టోల్ ఫ్రీ నెంబర్. 15100 సంప్రదించాలన్నారు. లోక్ అదాలత్ లో ఇరువర్గాల కక్షదారులకు రాజీ మార్గం ద్వారా సెటిల్మెంట్ చేయడం జరిగింది. ఆప్పీల్ చేసుకునే అవకాశం లేదన్నారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు సఖి లీగల్ కౌన్సిల్ దేగల కృష్ణయ్య మాట్లాడుతూ మహిళా సమస్యల పరిష్కారం కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకుంటే ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. న్యాయవాది నరేందర్ బాబు, వైస్ ప్రిన్సిపల్ లావణ్య, అధ్యాపకులు, విద్యార్థులు మరియు లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది..



బెల్లంపల్లి, నవంబర్04 (వుదయం ప్రతినిధి) అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని మాజీ ఎంపీపీ బుగ్గ రాజా రాజేశ్వర ఆలయ అన్నదాన ట్రస్టు చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి శ్రీ రాములు అన్నారు. తొలి కార్తీక సోమవారం నాడు వారి కుమారుడు 35వ జన్మదినం సందర్భంగా కీ" శే విష్ణువర్ధన్ జ్ఞాపకార్థమ్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా దాతల సహకారంతో ప్రతి సోమవారం భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా దాతలకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తాను బుగ్గ ఆలయ కమిటీ చైర్ పర్సన్ గా ఉన్న సమయంలో పరమేశ్వరుని అండ ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు వారిని శాలువతో ఘనంగా సన్మానించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలి

మండల విద్యాధికారి రమణ రెడ్డి



ముధోల్, నవంబర్ 4,(వుదయం ప్రతినిధి) విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని మండల విద్యాధికారి రమణ రెడ్డి అన్నారు. సోమవారం మండల విద్యావనరుల కేంద్రంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యు-డైస్, అపార్ లలో విద్యార్థుల వివరాలను నమోదు చేయాలన్నారు. ఎఫ్. ఎల్.ఎన్, ఎల్.ఐ. పి ద్వారా విద్యార్థుల అభ్యాసన ప్రక్రియలను వెలికితీసి పిల్లలు విద్యపట్ల ఆకర్షితులయ్యే విధంగా భోధించాలన్నారు. డిసెంబర్ 4 న కేంద్రప్రభుత్వం నిర్వహించే ఎన్. ఏ.ఏ.ఎస్ పరీక్షకు 3,6,9 తరగతుల విద్యార్థులకు సన్నదం చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహచారి, అమీర్ ఖుస్రో,మొహినోద్దీన్, మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# అధ్యాపకులకు ఆర్థిక విద్య కుల గనన ట్రేనింగ్







కుకునూర్ పల్లి నవంబర్ 04/వుదయం:ఈరోజు కుకునూరుపల్లి మండలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక విద్య కుల గణన విషయంలో ఈరోజు ప్రాథమిక పాఠశాల అధ్యాపకులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది ప్రాథమిక పాఠశాల టీచర్లు ఎనిమరేటర్లుగా పనిచేస్తారు వీరు వారు పనిచేస్తున్న గ్రామంలో ఒక్కొక్కరికి 150 ఇల్లు చొప్పున సర్వేకు ఇవ్వడం జరిగింది వీరు రేపటినుండి హౌస్ లిస్టింగ్ చేస్తారు మరియు ప్రతి ఇంటికి సర్వే స్టిక్కర్ అతికిస్తారు

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదికగా సమస్యలు పరిష్కారం

: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్ వెస్ట్, నవంబర్ 04(వుదయం విలేకరి) :జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల వినతులను స్వీకరించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదికగా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. గత వారం సమర్పించిన దరఖాస్తులలో ఎక్కువ మొత్తం పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని పరిష్కరించుటకు వీలుగాని దరఖాస్తులను దరఖాస్తుదారునికి అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణికి మొత్తం దరఖాస్తులు 87 రాగా అందులో ఎక్కువగా రెవెన్యూ సమస్యలపై 34, కలెక్టరేట్ సంబంధించిన సమస్యలపై 10, డిఆర్డిఓ 8, జి డబ్ల్యూ ఎం సి 9 దరఖాస్తులు రాగా మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని వాటిని వారం వ్యవధిలో పూర్తి చేయాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ (ఇన్చార్జ్ అడిషనల్ కలెక్టర్) వరంగల్ విజయలక్ష్మి, ఆర్డీవో శ్రీపాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి సంబంధిత జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# ముధోల్ మండలానికి ఎమ్మెల్యే రాక



ముధోల్, నవంబర్ 4,(వుదయం ప్రతినిధి) ముధోల్ మండలంలోని పలు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ వస్తున్నట్టు బిజెపి ముధోల్ మండల అధ్యక్షుడు కోరి పోతన్న తెలిపారు. ఈ సందర్భంగా కోరి పోతన్న మాట్లాడుతూ మండలంలోని చించాల, వెంకటాపూర్, ముధోల్, విట్టోలి, బొరేగాం, వడ్తాల, చింతకుంట, కారేగాం గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి పర్యటిస్తున్నారన్నారు.

# గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల తనిఖీ



జిన్నారం ,నవంబర్04(వుదయం ప్రతినిధి): మండలంలోని వావిలాల సోలక్పల్లి ఊట్ల జిన్నారం గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను తాసిల్దార్ బిక్షపతి సోమవారం ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని పరిశీలించారు. కొత్త మిషన్ల ద్వారానే వరి ధాన్యాన్ని సేకరించాలని ఐకెపి సిబ్బందికి సూచించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా త్వరితగతిన కొనుగోళ్ల ప్రక్రియ చేపట్టాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి వారంలోపు రైతుల ఖాతాల్లో డబ్బులు అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల జారీకై నూతన గైడ్ లైన్స్ ను జారీ

## షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందించడం ద్వారా వారి జీవితాలలో మార్పులు తీసుకురావచ్చు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ నవంబర్ 04(వుదయం ప్రతినిధి): షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందించడం ద్వారా వారి జీవితాలలో మార్పులు తీసుకురావచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో ఇటీవల కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలపై జారీచేసిన నూతన విధివిధానాల పై జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్, శాఖధిపతులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల జారీకై నూతన గైడ్ లైన్స్ ను జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పోస్టుమెట్రిక్ విద్యను అభ్యసించే షెడ్యూల్ కులాల విద్యార్థులకు 40% డైట్ చార్జీలను పెంచిన దృష్ట్యా, ఉపకార వేతనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్, అదే విధంగా షెడ్యూల్ కులాల శాఖలకు సంబంధించిన అధిపతులు చిత్తశుద్ధితో పనిచేసి విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందించాలని కోరారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం జారీచేసిన నియమ, నిబంధనలను జాగ్రత్తగా చదివి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు తలెత్తితే వెంటనే నివృత్తి చేసుకోవాలని ఆమె కోరారు .పేద విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు ఇవ్వడం వల్ల వారి జీవన పరిస్థితులు మారే అవకాశం ఉందని, భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివేందుకు, సమాజంలో మంచి స్థానంలో ఉండేందుకు ఎంతో మందికి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఎస్ సి అభివృద్ధి శాఖ డిడి ,జిల్లా పరిశ్రమల శాఖ జెడి కోటేశ్వరరావు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుండి రమణ రావు ఎల్డియం శ్రామిక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ ఇండియన్ పోస్టల్ డిపార్ట్మెంట్ సీనియర్ మేనేజర్ శ్రవణ్ కుమార్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ నుండి వినయ్ కృష్ణ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ కుల గణన సర్వేకు శిక్షణా కార్యక్రమం



అలంపూర్ నవంబర్ 4 (వుదయం ప్రతినిధి) మండల స్థాయిలో హౌస్ హోల్డ్ సర్వే గురించి శిక్షణ కార్యక్రమం అందరూ ఎస్జీటీ టీచర్స్ కు నిర్వహించడం జరిగినది ఎంపిడివో వెంకటయ్య తెలిపారు. సర్వేలో భాగంగా నవంబర్ 6 నుండి 8 తారీఖు వరకు హౌస్ లిస్టు ప్రిపేర్ చేయవలెనని, హౌస్ హోల్డ్ సర్వేకు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, రైతులు అయితే ధరణి పాస్ బుక్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర, బాలకృష్ణ, రాజేష్, ఏ పి ఓ లాల్ నాయక్ లు శిక్షకులుగా, ఎంపీఓ మహేష్ పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి కబడ్డీ పోటీకి ఎంపికైన విద్యార్థి




ముధోల్, నవంబర్4 (వుదయం ప్రతినిధి) మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన వినయ్ అనే విద్యార్థి జిల్లా కేంద్రంలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్- 17 బాలుర కబడ్డీ పోటీల్లో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అదిలాబాదులో జరిగే జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి ప్రధానోపాధ్యాయులు, పిడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు. జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.


# ఈనెల 10న చిత్రపు హనుమంతరావు గ్రంథాల ఆవిష్కరణ

హైదరాబాద్ నవంబర్ 4 : ప్రముఖ రచయిత చిత్రబానుమంతరావు రచించిన 'ఏడడుగులు' (నవలికలు) 'వర్ణ చిత్రం' కథల సంపటి గ్రంథాల ఆవిష్కరణ సభ ఈనెల 10వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ లోని రవీంద్రభారతి సమావేశ మందిరంలో మానస ఆర్ థియేటర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రసార కళా ప్రవీణ డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ప్రసిద్ధ రచయిత విహారి ముఖ్యఅతిథిగా విచ్చేసి రెండు గ్రంథాలను ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమం లో సాహితీవేత్తలు ఆర్ నాగేశ్వరరావు ప్రేమ మాన్వి సిఎస్ రాంబాబు తాళ్లపల్లి మురళీధర్ గౌడ్ అతిథులుగా పాల్గొంటారని మానస ఆర్ట్ థియేటర్స్ అధ్యక్ష కార్యదర్శులు బండారుపల్లి రామచంద్రారావు రఘు శ్రీ తెలిపారు



# ముఖ్యమంత్రి,, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం



కల్వకుర్తి నవంబర్ 4 (వుద యం ప్రతినిధి )సదర్ కు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ హోదా కల్పించినందుకు కల్వకుర్తి పట్టణంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మరియు కల్వకుర్తి శాసనసభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాహుల్, రేష్మ బేగం,రావడం జరిగింది ఈ కార్యక్రమంలో టేకులపల్లి లక్ష్మయ్య, యాదవుల హక్కుల పోరాటం మండల అధ్యక్షుడు మర్థాకు సైదులు యాదవ్, పర్వతాలు, రాష్ట్ర యువజన యూత్ నాయకులు సంతు యాదవ్, యువజన యూత్ పట్టణ అధ్యక్షుడు, వెంకటేష్ యాదవ్,రామస్వామి, గంగాధర్ సురేష్, మొత్తం యాదవ్, సురేష్ యాదవ్, వంశీ యాదవ్, రమేష్ యాదవ్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజన్లు సమాజానికి మార్గదర్శకులు...

### అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత



కోరుట్ల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) సీనియర్ సిటీజన్లు సమాజానికి మార్గదర్శకులని అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత అన్నారు సోమవారం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) గా బాధ్యతలు చేపట్టిన బిఎస్ లతను అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ జిల్లా డివిజన్ మండలాల ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ముద్రించిన పిలుపు పుస్తకాలను అడిషనల్ కలెక్టర్ ఆవిష్కరించారు ఈసందర్భంగా జిల్లాలో సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలను అభినందించారు ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ బాలయ్య ఎండి ఎక్బాల్ ఎండి జాఫర్ జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి డివిజన్ ప్రతినిధులు పాల్గొన్నారు

# కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించడానికి ఎన్యుమరెటర్లు సుశిక్తులు కావడం ఎంతో ముఖ్యం

- అనుమానాలు ఏమున్నా నివృత్తి చేసుకోవాలి
-సర్వే లో ఏ చిన్న అనుమానం లేకుండా పూర్తిస్థాయి శిక్షణ తీసుకోవడం చాలా ఆవశ్యకమని లేని పక్షంలో అనుమానంతో తప్పులు చేసే ప్రమాదం ఉంది
-నవంబర్ 9 నుండి ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభించాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి నవంబర్ 04(వుదయం ప్రతినిధి):సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించడానికి ఎన్యుమరెటర్లు సుశిక్తులు కావడం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేసేందుకు ఎన్యుమరెటర్లుగా ఉపాధ్యాయులను నియమించడంతో సోమవారం మధ్యాహ్నం నుండి అన్ని మండలాలు మున్సిపాలిటీల్లో ఎన్యూమరెటర్లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ కొత్తకోట మున్సిపల్ కమిషనర్ కార్యాలయ సమావేశ మందిరం, మదనపూర్ మండలానికి సంబంధించిన రైతు వేదికలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్వే చేయడంలో ఏ చిన్న అనుమానం లేకుండా పూర్తిస్థాయి శిక్షణ తీసుకోవడం చాలా ఆవశ్యకమని లేని పక్షంలో అనుమానంతో తప్పులు చేసే ప్రమాదం ఉంటుందన్నారు. అనుమానాలు ఏమున్నా నివృత్తి చేసుకోవాలని ఎన్యూమరేటర్లను సూచించారు. ఎన్యుమరెటర్లకు కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. సర్వే నమూనా ఫారాలు అందరికీ ఇవ్వడం జరిగిందని, వీటితో పాటు సర్వేకు అవసరమైన అన్ని మెటీరియల్ ఎన్యూమరెటర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు. వాటిని పరిశీలించి అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. నవంబర్ 6వ తేదీ నుండి కేటాయించిన ఎన్యూమరెటర్



బ్లాక్ ఎక్కడుందో తెలుసుకొని కుటుంబ జాబితా తయారు చేసుకోవాలని, నవంబర్ 9 నుండి ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభించాలని సూచించారు. సర్వేలోని ప్రశ్నావళిలో స్టార్ గుర్తు ఉన్న ప్రతి ప్రశ్నకు సమాధానం కోడ్ రూపంలో నమోదు చేయాల్సి ఉంటుందని, అందువల్ల పుస్తకంలో ఇచ్చిన అన్ని కోడ్ లను జాగ్రత్తగా చూసుకొని అవగాహన చేసుకోవాలని సూచించారు. సర్వే చేసిన నివేదికను ఏ రోజుకు ఆరోజు సంబంధిత పంచాయతీ సెక్రటరీలకు , మున్సిపల్ కమిషనర్ కు అప్పగించాలని, అదేరోజు ఆన్లైన్ లో డాటా నమోదు చేసి రిపోర్టులను జాగ్రత్తగా భద్ర పరచేవిధంగా



చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రతి ఎన్యూమరేటర్ కు తన బ్లాక్ పరిధి ఎక్కడి నుండి ఎక్కడ వరకు ఉందో స్పష్టంగా తెలుసుకోవాలని అందుకు పంచాయతీ సెక్రటరిలు, మున్సిపల్ వార్డు అధికారులు బాధ్యత తీసుకొని ఎన్యుమరెటర్లకు చూపించాలని ఆదేశించారు. కొత్తకోట మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, మదనాపూర్ మండలం ప్రత్యేక అధికారి మల్లికార్జున్, తహసిల్దార్ అబ్రహం లింకన్ ఎంపీడీఓ ప్రసన్నకుమారి, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ వివోఏ ల సమస్యలు పరిష్కరించండి.



వెల్దండ నవంబర్ 4 (వుద యం ప్రతినిధి ) ఐకెపి వివో ఏ లా పరిష్కరించాలని మండల మహిళా సమైక్య కార్యాలయం ముందు సోమవారం మండలంలోని వివిధ గ్రామ సంఘాలలో పనిచేస్తున్న విఓఏ లు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా ఏపియం రాములు కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు

సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వివోఏ లకు

గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం సెర్ప్ నుండి ?5000 రూ.ఎ గ్రామ సంఘం నుండి ఇవ్వాల్సిన 3000 రూపాయలు కలిపి మొత్తం ? 8000 గౌరవ వేతనం ఇవ్వాలి. కానీ గ్రామసంఘం నుండి ఇవ్వాల్సిన ?3000 ఇవ్వడం లేదు.గ్రామ సంఘాల నుంచి ఇవ్వాల్సిన ?3,000 గౌరవ వేతనాన్ని వెంటనే ఇవ్వాలిఅదేవిధంగాస్త్రీనిధి రికవరీ మొత్తం వివోఏలు చేస్తున్నప్పటికీ లిగత రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న స్త్రీనిధి ఇన్సెంటివ్ గ్రామ సంఘాలకు లకు వెంటనే చెల్లించాలిగ్రేడింగ్ పేరుతో వివో ఏ లకు వేతనాలు ఇవ్వడం లేదు దీనివల్ల వివో ఏలు ఆర్థికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. లిగ్రేడింగ్ పద్ధతిని తీసివేసి ప్రతి నెల 1వ తారీఖున వేతనాలు ఇవ్వాలిలిప్రభుత్వ హామీ ప్రకారం 20 వేల వేతనం ఇవ్వాలిలిలి20 లక్షల సాధారణ బీమా మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలిలిలిగ్రామ సంఘాలలో లాప్టాప్ సౌకర్యం లేక ఉన్న ఫోన్లు సపోర్ట్ చేయక ఆన్లైన్ పనులు చేయలేకపోతున్నాము. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గ్రామ సంఘానికి ఒక ట్యాబ్ ,నెట్ సౌకర్యం కల్పించాలిలిప్రతి మూడు నెలలకు ఒకసారి చేసే వివో ఏ రెన్యువల్ పద్ధతిని తీసివేయాలిలిమా డిమాండ్స్ లను అమలు చేయని పక్షంలో ఉద్యమాన్ని దశలవారీగా ఉధృతం చేస్తామని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్, మణిపాల్ , మండల కార్యదర్శి వసంత జహేదా జ్యోతి సత్యవతి సునిత లక్ష్మీ ధన్సింగ్ వివోఏ లందరూ పాల్గొన్నారు

## సిసిఐ కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి / ఆలేరు : నవంబర్ వుదయం ప్రతినిధి : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సిసిఐ కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకొని రైతులు తమ యొక్క పంటను అమ్ముకొని లబ్ధి పొందాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో గల పత్తి కొనుగోలు కేంద్రాలను ( సీసీఐ ) ని ప్రారంభించిన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి. సోమవారం ఆలేరు మండల కేంద్రంలో గల శ్రీ మల్లికార్జున ట్రేడర్స్ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మరియు శారాజిపేటలో గల పత్తి కొనుగోలు కేంద్రాలను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు నష్టం జరుగుతుందని సిసిఐ కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకొని రైతులు తమ యొక్క పంటను అమ్ముకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ సుదగాని శ్రీనివాస్ గౌడ్, డిఎంఓ, మార్కెట్ కమిటీ సెక్రటరీ, పి ఎ సి ఎస్ చైర్మన్ మొగుల గాని మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇల్లందుల మల్లేష్ గౌడ్, తండ పాండురంగం గౌడ్, ఎగిరి యాదగిరి, బిస కృష్ణరాజు, జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్ రైతులు సింగిరెడ్డి సత్తిరెడ్డి, పోలిశెట్టి సింగరాయలు, బండి నరసయ్య, బెజ్జంకి రామ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మోటె మల్లేష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సన్నిధిలో 22వ రోజు అన్నదాన కార్యక్రమం



అనంతగిరి (వుదయం నవంబర్ 04)తెలంగాణా శబరిమల గా పేరు గాంచిన అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 22,వ రోజు అన్నదానం ఇట్టి ,కార్యక్రమానికి దాతలుగా ఆర్. హరి కుమార్ రాజ్యలక్ష్మి దంపతులు (ముదిగొండ) మరియు జి. ఆశీర్వాదం కోటమ్మ దంపతులు ఖానాపురం వ్యవహారించినారు,కార్యక్రమం లో చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య,మహాలక్ష్మయ్య ,గాదం శ్రీను, ఐతనబోయిన వెంకటేశ్వర్లు జి. ఆశీర్వాదం, ఆర్, హరి కుమార్,కక్కిరేణి రామారావు తదితరులు,మరియు ఈరోజు సుమారుగా360 మందికీ పైగా అయ్యప్ప లు పాల్గొన్నారు...

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ...

### కలెక్టర్ బి సత్యప్రసాద్



కోరుట్ల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) రాయికల్ మండలంలోని మహితాపూర్ రామోజీపేట్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్బంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉందని తనిఖీ చేశారు సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుందని తెలుసుకున్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈకార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ ఎమ్మార్వో ఖయ్యూం మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా సర్వే నిర్వహించాలి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 04(వుదయం ప్రతినిధి) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియ ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా గణన చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి (సిపిఓ) బాబూరావు తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహణకు నియమించిన భూపాలపల్లి, కాటారం డివిజన్ల ఎన్యూమరేటర్లుకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, సిపిఓ సర్వే పై పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 6వ తేదీ జిల్లాలో సర్వే ప్రారంభం అవుతుందని తెలిపారు. సర్వే విధులు కేటాయించిన ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాటుకు తావు లేకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. సర్వే నిర్వహణలో ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారం సేకరణ చేయాలని పేర్కొన్నారు. సర్వేలో 10 మంది ఎన్యూమరేటర్లకు పర్యవేక్షణకు ఒక సూపర్ వైజర్ ను నియమించడం జరిగిందని అన్నారు. సర్వే నిర్వహణలో మండల నోడల్ అధికారి, కోర్ టీము, జిల్లా నోడల్ అధికారిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. 150 కుటుంబాలను ఒక బ్లాకుగా కేటాయించామని, తదుపరి కుటుంబాలకు బై నంబర్ తో గణన చేయాలని తెలిపారు. సర్వే జరిగిన ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని తెలిపారు. డేటా ఎంట్రీ పూర్తి చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లును నియమించామని పేర్కొన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జగూడెం తండ గ్రామంలో వివిధ శుభకార్యంలో పాల్గొన్న కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



అనంతగిరి ( వుదయం నవంబర్ 04) భూక్యా రవి తండ్రి రామచంద్రు గారి నూతన గృహప్రవేశం పూజాకార్యక్రమంలో పాల్గోని తదుపరి పానుగోతు భార్గవ్ నాయక్ తండ్రి రామచంద్రు వివాహం అక్టోబర్ 26న పెళ్ళి జరిగింది.పెళ్ళికి హాజరు కానందున ఈరోజు వెసులు బాటు చెసుకోని వారి ఇంటికి వెళ్ళి నూతన వధువరులను ఆశీర్వదించారు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, సీనియర్ నాయకులు పందిరి వీరయ్య,ఐతన బోయిన వెంకటేశ్వర్లు,పోరెల్ల సత్యనారాయణ,గుగులోతు పంతులు మాజీ సర్పంచ్,మండల %బాజ% సెల్ అధ్యక్షులు లక్ష్మలా వెంకటప్పయ్య,కోదాడ టౌన్ పార్టీ యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్,గుగులోతు వాసు,రవి,దారావతు రామకృష్ణ,శంకర్,శ్రీరామ్,లక్ష్మణ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాగి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ప్రారంభం



నిజాంసాగర్, నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాజీ గ్రామ శివారులో గల గాయత్రి షుగర్ ఫ్యాక్టరీలో సోమవారం చెరుకు క్రషింగ్ ను కర్మాగారం వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాలరావు, సీడీసీ చైర్మన్ షాదుల్లాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల చెరకు క్రషింగ్ను లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేన్ జనరల్ మేనేజర్ వెంగల్ రెడ్డి, జనరల్ మేనేజర్ ఇంజినీరింగ్ సెక్షన్ రాజబాబు, సుబ్బారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, సభ్యులు సభ్యులు అనితా సింగ్, భాస్కర్ రెడ్డి సుగుణ, భూషణరావు, ముత్యాల నాయుడు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్ర. (వుదయంప్రతినిది)కామారెడ్డి మద్నూర్ టూ కపిల్ దర్ పాదయాత్ర భక్తుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరావ్ం పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని మటదిపతి తములుర్ మారాజ్ తెలిపారు అదేవిదంగా ప్రక గ్రామాలనుండి భక్తులు పేద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశిశు లు తీసుకున్నారు..

## మున్సిపల్ వైస్ చైర్మన్ ను పరామర్శించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్



యాదాద్రి భువనగిరి / యాదగిరిగుట్ట : నవంబర్ వుదయం ప్రతినిధి : యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటం రాజు యాదవ్ తండ్రి మేడబోయిన కొమురయ్య ఆదివారం మృతిచెందగా ఆయన మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు,
సుదగాని పౌండేషన్ చైర్మన సుదగాని హరిశంకర్ గౌడ్. ఈ కార్యక్రమంలో నాయకులు కోల వెంకటేష్ గౌడ్, పలుగుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా?



కోరుట్ల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) గ్రామాల్లోని సర్పంచులు పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు అడిగితే రేవంత్ రెడ్డి సర్కార్ అక్రమ అరెస్టులు చేయడం సమంజసం కాదని భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు సర్పంచుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని హైదరాబాద్ జూబ్లీహిల్స్ పెద్దమ్మ దేవాలయం ఆవరణలో సోమవారం నిరసన దీక్షకు సర్పంచులు వెళతారనే భయంతో ముందస్తు అరెస్టులు చేయడం అవివేకమని రాజేష్ ధ్వజమెత్తారు సర్పంచుల న్యాయమైన పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చెపడతామని హెచ్చరించారు.

సర్పంచులకు బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తూ ఆర్థికంగా నష్టపోవాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని రాజేష్ హెచ్చరించారు అరెస్టయిన వారిలో కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి పిడుగు సంధయ్య వనతడుపుల అంజయ్య చెప్యాల నర్సయ్య దుంపల రాజనర్సయ్య నూతిపెల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం...

## -నూతన సభ్యత్వాన్ని అందజేసిన బిజెపి జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపేల్లి గోపాల్ రెడ్డి



కోరుట్ల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వం అందజేస్తున్న భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ నాయకులు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు కోడిపేల్లి గోపాల్ రెడ్డి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కమిటీ సత్యనారాయణ ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వేములవాడ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు కోడిపేల్లి గోపాల్ రెడ్డి తో పాటు కథలాపూర్ మండల బిజెపి అధ్యక్షులు కంటే సత్యనారాయణ బిజెపి నాయకులు భక్తుల రవి ఆంజనేయులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి...

## -ప్రజావాణి ఫిర్యాదులు : 22
## -జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



కోరుట్ల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డితో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 22 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఆర్డీఓలు మధు సుధన్ శ్రీనివాస్ జివాకర్ రెడ్డి కలెక్టరేట్ ఏఓ హన్మంత రావు వివిధ జిల్లా అధికారులు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎంబీబీఎస్ 2024 బ్యాచ్ స్టూడెంట్స్ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్




కోరుట్ల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) సోమవారం స్థానిక మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ 2024 బ్యాచ్ స్టూడెంట్స్ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్గా మారడం అనేది చిన్న విషయం కాదని ఎంతో కృషి పట్టుదల ఉంటే కానీ ఇక్కడి వరకు రాలేరని దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

అదే విధంగా వైద్యులుగా మారిన తర్వాత వైద్య సేవలు అందించాలంటే ముందుగా నిస్సహాయత మానవతా దృక్పథం యొక్క విలువలు తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ఎక్సలెన్స్ సర్టిఫికెట్లను కలెక్టర్ ప్రధానం చేశారు ముందుగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఎన్ ఏస్ ఖాద్రి మాట్లాడుతూ కళాశాల సౌకర్యాలను వివరించి విద్యార్థుల ప్రతిభను గురించి కొనియాడారు ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ రాములు వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కొర్రీలు పెట్టకుండా ధాన్యం తీసుకోవాలి : సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం

యాదాద్రి భువనగిరి/రాజపేట నవంబర్4 వుదయం ప్రతినిధి : నిబంధనల ప్రకారం ఉన్న ధాన్యాన్ని కొర్రీలు పెట్టకుండా వెంటనే తీసుకోవాలని వర్షాలు సూచన ఉన్న కారణంగా ఐకెపి అధికారులు వెంటనే స్పందించి లారీల ద్వారా ధాన్యాన్ని తరలించాలని సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం కోరారు.

రాజపేట మండలం బేగంపేట గ్రామస్తుల రైతులు ఎదుర్కొంటున్న సమస్య వరి ధాన్యాన్ని ఐకెపి సెంటర్లలో ఆరబెట్టి మ్యాచరు 15 రావాలని నిబంధన పెట్టారని, మండలంలో ఇంచుమించుగా అన్ని గ్రామాల ఐకెపి సెంటర్లలో ధాన్యం గలగల ఎండినట్టుగా రైతు సంఘం ప్రతినిధులను పరిశీలన చేయగా ఐకెపి సెంటర్ అధికారులు మ్యాచరు ఇంకా సరిగా లేదని కొర్రీలు పెడుతున్నారన్నారు. అకాల వర్షాలతో ఎండబెట్టిన



ధాన్యం తడిసి ముద్దయి అవకాశాలున్నాయని సిపిఐ రైతు సంఘం ప్రతినిధి బృందం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తక్షణమే రాజపేట మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతుల ధాన్యాన్ని లారీలలో లోడ్ చేసి రైస్ మిల్లులకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు కొల్లూరి రాజయ్య కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం మూల అరుణాలు ఒగ్గు కరుణాకరు మూల పోశయ్య పెల్లి కొమురయ్య రైతులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ కు పూజ చేసి పనులు ప్రారంభించిన

## -మున్సిపల్ ఛైర్మన్ చిన్న దేవన్న



అలంపూర్ నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మునిసిపాలిటీ పరిధిలో అంబేద్కర్ చౌక్ దగ్గర పెద్ద వాగుపై నిర్మించిన బ్రిడ్జి పై మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోని మైలోని గడ్డ, క్రొత్త బస్టాండ్ ఏరియా, భరత్ నగర్, గాజుల పేట, బూరందొడ్డి కాలనీ, రాయిచూర్ రోడ్ చౌరస్తా, బుడగ జంగాల కాలనీ ఏరియాలకు నీళ్లు అందించే ఎమ్మార్వో ఆఫీస్ వెనుక గల ట్యాంక్ కు నీళ్లు ఎక్కించెందుకు వేసిన పైప్ లైన్ అంబేద్కర్ చౌక్ దగ్గర బ్రిడ్జి నిర్మాణం వల్ల గతంలో కనెక్షన్ తీసివేయడం జరిగింది. అయితే ఇట్టి ట్యాంక్ కు తెలంగాణ చౌరస్తా దగ్గర లైన్ కలిపి ఇప్పటివరకు నీళ్లు అందించడం జరిగింది. ఇప్పుడు బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయినందున బ్రిడ్జి పైనే ఫుట్ పాత్ పై పైప్ లైన్ ఏర్పాటు చేసి కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. దీనివల్ల గెస్ట్ హౌస్ దగ్గర గల మిషన్ భగీరథ ట్యాంక్ త్వరగా నిండి పట్టణంలో మంచి నీళ్లకు కొదువలేకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు కౌన్సిలర్ చాకలి నర్సింహులు, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజశేఖర్, వాటర్ లైన్ మెన్ చిన్న నర్సింహులు, కాంట్రాక్టర్ కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దర్మయుద్ధ మహాసభకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ రాజపేట మండల నాయకులు

యాదాద్రి భువనగిరి/రాజపేట నవంబర్ 4 వుదయం ప్రతినిధి: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయకుండా మాదిగ జాతిని మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి మోసాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ తో మాదిగల ధర్మ యుద్ధ ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభ కు సోమవారం రాజపేట నుండి బయలుదేరారు.

సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ భర్తీలు చేపడుతూ మాదిగలకు తీరని అన్యాయం చేస్తుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని , మాదిగల నోటికాడి ముద్దను లాగేస్తున్న మాదిగ నమ్మకద్రోహి రేవంత్ రెడ్డి అని ఆవేదన వ్యక్తం చేశారు. తరలి వెళ్లిన వారిలో రాజపేట మండల శాఖ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్ కుమార్, ఎం ఈ ఎఫ్ జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు, కోయ బాలరాజు, మండల నాయకులు గంధమల సురేష్, భూపతి బాలకిషన్, సిరిపంగ గణేష్, పాముకుంట గ్రామ శాఖ అధ్యక్షులు రఘుపతి నరేష్,ప్రధాన కార్యదర్శి వెంకటాపురం ప్రవీణ్, బడే రజినీకాంత్, వెంకటాపురం శేఖర్,దుబ్బాసిదయాకర్ ప్రకాష్, దుబ్బాసి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కుర్రారం టి.ఎఫ్. టి. నుండి సొసైటీ ఏర్పాటు కోసం గౌడ సంఘం వినతి...

## -ఆమోదించి ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ హనుమంతరావు.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): రాజాపేట మండలం కుర్రారం గ్రామ గీత కార్మిక సంఘం టి. ఎఫ్. టి. సభ్యుల నుండి సొసైటీ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ శగ్గం సైదులు తో అక్కడే చర్చించి సొసైటీ ఏర్పాటు చేయాలని మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారు. 30 సంవత్సరాల కాలం నుండి తాము ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు పొందడం లేదని, 30 మంది సభ్యులు ఉన్నట్లు, ప్రస్తుత పరిస్థితుల్లో వారు కళ్ళు గీసేందుకు చెట్లు ఎక్కలేకపోతున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. సొసైటీ ఏర్పాటుకు మౌఖిక ఆదేశాలు ఇవ్వడంతో కలెక్టర్ ను కుర్రారం గ్రామ గీత కార్మిక సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ సైదులుకు జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.

# చల్లూరు లో గో మాత కు పూజలు.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 4(దయం ప్రతినిధి : రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో కార్తీకమాసం సందర్బంగా శ్రీ శ్రీ శ్రీ శివశంకర పార్వతి దేవాలయం ఆవరణలో సోమవారం గోమాత పూజను గ్రామ ప్రజలు సంప్రదాయంగా భక్తితో చేశారు. సకల దేవతా మూర్తులు నిక్షిప్తమైన గోమాత ను పూజిస్తే సకల సంపదలు ఆయురారోగ్యాలతో ఉంటారని పురాణాలూ చెబుతున్నాయని,ఈ మాసంలో గోపూజా చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ దంపతులు బింగి శ్రీనివాస్ అలివేణి, బిల్ల. లాలయ్య పద్మ,పోతారాజు. శేఖర్,గణపురం. భావనందం, నితిన్, లక్ష్మిపతి, పి. రామనాదం, ఆలయ పూజారి శంకు. భద్రప్ప, అధికసంఖ్యలో గ్రామప్రజలు పాలుగోన్నారు.

# కోతులు కుక్కలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సమస్యను పరిష్కరించండి

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 04(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రజల నివాసాలలో కోతులు కుక్కలు స్వరవిహారం చేస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని సమస్యలను పరిష్కరించాలని సోమవారం ప్రజా దర్బార్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందించినట్లు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భూపాలపల్లి మండల కార్యదర్శి వెంకటేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు భూపాలపల్లి జిల్లాకేంద్రంతోపాటు జిల్లాలోని పలు మండలాలలో ప్రజలకు కోతుల కుక్కల బెడద నుండి కాపాడాలని కోరారు గత ఐదు సంవత్సరాలుగా ఒకటి రెండుగా ఉన్న కోతులు కుక్కలు నేడు వందల సంఖ్యలో వేల సంఖ్యలో వారి సంతతి పెరుగుతున్న దుస్థితి ఏర్పడిందని వాటికి జంతు సంరక్షణ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోకపోగా దినదినం అభివృద్ధి చెందుతున్న భూపాలపల్లి పట్టణంతోపాటు గ్రామాలలో ప్రజలు వారి వారి పనులు చేసుకోవడానికి ఇబ్బంది ఆటంకంగా మారిందని కోతులు కుక్కలు ప్రజలను అనేక ఇబ్బందుల గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల అధికారులకు ఎన్నో మార్లు మొరపెట్టుకున్న నామమాత్రపు ఒకటి రెండు వాహనాలలో బోన్లల్లో బంధించి బయటకు పంపించామని చేతులు దులుపుకున్నారే తప్ప పూర్తిస్థాయి పరిష్కారం ఏర్పడలేదని వాటి నుండి ప్రజలకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్న ప్రజాప్రతినిధులు మున్సిపల్ పాలకవర్గం చూసి చూడనట్టు వ్యవహారిస్తున్నారని. కుక్కలు చికెన్ మటన్ షాపుల వద్ద స్వర విహారం చేస్తూ వారు కోసినటువంటి చికెన్ మటన్ తిని వాటి చర్మం ఊడిపోయి తెల్లబడుతూ వాటికి అనేక రోగాలు సంభవిస్తున్న ఎవరు పట్టించుకోకుండా చూస్తున్నారని కుక్కలకు



సోకిన వింత రోగాలు మనుషులకు కూడా సంభవించే అవకాశం లేకపోలేదని ప్రజల మీద ప్రజాప్రతినిధులకు పాలకవర్గానికి ఎలాంటి ప్రేమ ఉందో భూపాలపల్లి పట్టణంలో ఇబ్బంది పడే ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. గత నెలలో జరిగిన దసరా పండుగకి మున్సిపల్ పాలకవర్గం 20 లక్షలకు పైచిలుకు నిధులు వెచ్చించి ఖర్చు చేసిందని దసరా వేడుకలను ఆడంబరంగా జరిపిందని అదే ప్రజలకు ఉపయోగపడే అటువంటి పనిని ప్రజలు ఇబ్బంది పడుతున్న వారి వ్యవస్థలను గమనించకుండా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పని చేయాల్సిన అప్పటికి పట్టించుకోకపోవడం ఇంతకంటే మరో దురదృష్టకరమైన చర్య లేదని వారు ప్రభుత్వాన్ని పాలకవర్గాన్ని అధికారులను తప్పుపట్టారు. పట్టణంతో పాటు జిల్లాలోని గ్రామాలలో ఉన్న కోతులు కుక్కలు ప్రజలపై దాడిచేయడం వల్ల ఆసుపత్రుల పాలై ఎవరికి చెప్పుకోకుండా వైద్యం చేయించుకున్నారే తప్ప బయటకి చెప్పుకోలేని పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి కోతుల కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమంలో చేస్తామని హెచ్చరిస్తూ ప్రకటనలో తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు వెంటనే చేపట్టాలి...

## -అన్నదాతలకు ఇబ్బందులు కలిగిస్తే ఉద్యమిస్తాం...
## -భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్

కోరుట్ల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని కోరుట్ల మండలం భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ఇచ్చి గద్దెనెక్కి అన్నదాతలను అనేక ఇబ్బందులకు



గురి చేస్తుందని ఆరోపించారు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను నెల రోజుల క్రింద ప్రారంభించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క ధాన్యం గింజలు కూడా కొనుగోలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్నదాతలకు అనేక కష్టాలు వచ్చాయన్నారు రుణమాఫీ రైతు బంధు సక్రమంగా అందించకుండా మాయ మాటలు చెబుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ కాలం వెళ్లదీస్తుందన్నారు ముఖ్యమంత్రి ఒక మాట మంత్రులు మరో మాట చెప్పుతూ ప్రజలను మాటల గారడీతో ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు వరి ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ను దేవుడు ఎరుగు కానీ పండించిన పంటను కొనుగోలు చేయకుండా రోజులు గడుపుతున్నారన్నారు కొనుగోలు కేంద్రాల్లో అన్నదాతలు వరి ధాన్యాన్ని పోసి నెల రోజులు గడుస్తున్న ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు తమ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్నదాతల అభివృద్ధి కోసం ఉద్యమిస్తుందని తెలిపారు ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి అన్నదాతలకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు

# మాజీ సర్పంచ్ ల అరెస్టులను ఖండిస్తున్నాం:దావ వసంతసురేష్

## -మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి
## - జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 04 ( వుదయం ): పెండింగ్ బిల్లులు కోసం పోరుబాటకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్ లను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. సోమవారం సిఎంను కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైద్రాబాద్ కు వస్తే సర్పంచులను అడ్డుకోవడం,అక్రమంగా నిర్బంధించడం



అప్రజాస్వామికం అని అన్నారు.రాష్ట్రంలో అసమర్థ పాలన కొనసాగుతుందని ప్రజాపాలనలో ప్రశ్నిస్తే అరెస్టులు చేయడమే అనే ధోరణి కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తోందని అన్నారు. ప్రజాపాలన అంటే ఉరికి సేవ చేసిన సర్పంచులను అరెస్టులు చేయడమేనా? అని అన్నారు.

సర్పంచులు ప్రజలకు పని చేసిన దానికే డబ్బులు ఇవ్వమంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇంత కోపమొచ్చింది.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం,రేవంత్ కి ఎందుకు మాజీ సర్పంచులు అంటే ఇంత కోపం. చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు డబ్బులు ఉండవు..పెద్ద పెద్ద బడా కాంట్రాక్టులకు కమిషన్ ల కోసం బిల్లులు చెల్లించేందుకు డబ్బులు ఉంటాయి అని అన్నారు.సర్పంచ్ ల బిల్లులు చెల్లించడానికి డబ్బులు లేవు కానీ లక్షన్నర కోట్లతో మూసి ప్రాజెక్ట్ చేపట్టడానికి రేవంత్ రెడ్డి దగ్గర డబ్బులున్నాయి.బిల్లులు చెల్లింపు చేయకుండా సర్పంచ్ లను ప్రభుత్వం వేధిస్తోంది,భయపెడుతోందన్నారు.

ఇప్పటికే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది,పారిశుధ్యం పడకేసిందన్నారు.మాజీ సర్పంచ్ ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి.అంతేకాదు ఇవాళ అక్రమంగా అరెస్ట్ చేసిన మాజీ సర్పంచ్ లను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ముందస్తు అరెస్టులు.....

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పోరుబాట కు పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్ లు రాష్ట్రవ్యాప్తంగా ముందస్తుగా ఎక్కడికక్కడ పోలీసులు అరెస్ట్ లు చేసిన పరిస్థితి నెలకొంది . ఇందులో భాగంగా రాయికల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ ల ను అరెస్టు చేయగా వారికి మద్దతుగా రాయికల్ కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి, మాజీ ఈఏ ఏం సి వైస్ ఛైర్మన్ బర్కం మల్లేష్ , పట్టణ ప్రధాన కార్యదర్శి , కౌన్సిలర్ మహేష్ గౌడ్, యువనాయకులు వెంకటేష్ నాయక్ వారి వెంట ఉండి మద్దతు తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమంలో బాదితుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు



గద్వాల నవంబర్ 4 (వుదయం ప్రతినిధి) జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బాదితుల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులను ఏలాంటి ఆలస్యం లేకుండా తక్షణ పరిష్కారం అయ్యే విధంగా కృషి చెయ్యాలని సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పి తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో డి.ఎస్పి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈ రోజు వచ్చిన పిర్యాదులలో
భూ వివాదాలకు సంబందించి -02
భర్త వేదింపులకు సంబందించి -01
గొడవకు సంబంధించి -01
ఇథనాల్ కంపెనీ ఏర్పాటు వద్దని -01
ఇతర అంశాలకు సంబంధించి -02 పిర్యాదులు రావడం జరిగింది.

## అధిక సాంద్రత ప్రత్తి, తేనెటీగల పెంపకంపైన శిక్షణ



బెల్లంపల్లి, నవంబర్04 (వుదయం ప్రతినిధి)ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి మరియు జాతీయ ప్రత్తి పరిశోధన సంస్థ, నాగపూర్ సంయుక్తంగా కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లిలో అధిక సాంద్రత ప్రత్తిపై తేనెటీగల పెంపకంపైన శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగిందనిడా. కోట శివకృష్ణ, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి

ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి మరియు జాతీయ ప్రత్తి పరిశోధనా సంస్థ, నాగపూర్ సంయుక్తంగా జాతీయ ఆహార భద్రత మిషన్ క్రింద ఉత్తమ పద్ధతుల ద్వారా ప్రత్తి ఉత్పాదకతను పెంచేలా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 425 ఎకరాలలో రైతు క్షేత్రాలలో ప్రదర్శనలను నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగా అధిక సాంద్రత ప్రత్తిపైన మరింత అవగాహన పెంచే ఉద్దేశ్యంతో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతేగాక గ్రామీణ యువతకి తేనెటీగల పెంపకంపైన కూడా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అందులోభాగంగా తేనెటీగల పెంపకంలో పాటించాల్సిన మెళకువల పైన అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి శాస్త్రవేత్తలు డా. తిరుపతి, శ్రీ. నాగరాజు, కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి యంగ్ ప్రొఫెషనల్స్ డా. ప్రియాంక, శైలజ, అనిల్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం



యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి : నవంబర్ వుదయం ప్రతినిధి : అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల ఆంజనేయులు అన్నారు. సోమవారం సర్పంచుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని హైదరాబాదులో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా మండల సర్పంచ్ లను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పోగుల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఇమ్మడి మల్లప్ప, బిచ్చు నాయక్, భాస్కర్ నాయక్, మహేందర్, రామోజీ నాయక్, బాలకృష్ణ, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల జారీకై నూతన గైడ్ లైన్స్ ను జారీ

**షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందించడం ద్వారా వారి జీవితాలలో మార్పులు తీసుకురావచ్చు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్లగొండ నవంబర్ 04(వుదయం ప్రతినిధి): షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందించడం ద్వారా వారి జీవితాలలో మార్పులు తీసుకురావచ్చుని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో ఇటీవల కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలపై జారీచేసిన నూతన విధివిధానాల పై జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్, శాఖధిపతులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం పోస్ట్ మెట్రిక్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల జారీకై నూతన గైడ్ లైన్స్ ను జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పోస్టుమెట్రిక్ విద్యను అభ్యసించే షెడ్యూల్ కులాల విద్యార్థులకు 40% డైట్ చార్జీలను పెంచిన దృష్ట్యా, ఉపకార వేతనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్, అధి విధంగా షెడ్యూల్ కులాల శాఖలకు సంబంధించిన అధిపతులు చిత్తశుద్ధితో వనిచేసి విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు అందించాలని కోరారు.ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం జారీచేసిన నియమ, నిబంధనలను జాగ్రత్తగా చదివి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు తలెత్తితే వెంటనే నివృత్తి చేసుకోవాలని ఆమె కోరారు .పేద విద్యార్థులకు సకాలంలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు ఇవ్వడం వల్ల వారి జీవన పరిస్థితులు మారే అవకాశం ఉందని, భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివేందుకు, సమాజంలో మంచి స్థానంలో ఉండేందుకు ఎంతో మందికి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఎస్ సి అభివృద్ధి శాఖ డిడి ,జిల్లా పరిశ్రమల శాఖ జెడి కోటేశ్వరరావు, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుండి రమణ రావు ఎల్డియం శ్రామిక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ ఇండియన్ పోస్టల్ డిపార్ట్మెంట్ సీనియర్ మేనేజర్ శ్రవణ్ కుమార్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ నుండి వినయ్ కృష్ణ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో రాజపేటలో భజన .



యాదాద్రి భువనగిరి/ రాజాపేట, నవంబర్ 4 వుదయం ప్రతినిధి : రాజపేటలోని శ్రీ రామకృష్ణసాయి మందిరంలో శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా సోమవారం రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో అదరాశి పల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో హరే రామ నామ సంకీర్తన జరిగింది . ప్రసాద దాతలు నమిల గ్రామానికి చెందిన మేక వెంకటేశ్వర రెడ్డి కూతురు మేక సుప్రజా రెడ్డి జన్మదినం పురస్కరించుకొని మేక వెంకటేశ్వర రెడ్డి, తల్లి మేక రాజమ్మ, భార్య సాయి కృపా రెడ్డి, పెద్దకొడుకు భరద్సింహారెడ్డి, రెండవ కొడుకు జయసింహారెడ్డి, మూడవ కుమారుడు సాయి షణ్ముఖ (నరసింహారెడ్డి), కొత్త జాల గ్రామఠాకూర్ ఉపేందర్ సింగ్,వెూతిబాయ్, ఠాకూర్ ధర్మేందర్ సింగ్,లావణ్య,ఠాకూర్ ఆకాంక్ష,ఠాకూర్ హర్షద్ సింగ్, నాగేందర్ సింగ్ , సోనియా,రచిత్ సింగ్, శివాన్ష్ సింగ్జితేందర్ సింగ్, మౌనిక, విహనా ఠాకూర్ , రాజపేటకు చెందిన ఇమ్మడి శ్రీనివాసులు శ్రీదేవి దంపతులు, కుమారులు, చల్లూరు గ్రామానికి చెందిన శేఖర్, భవాని దంపతులు చంద్రయ్య యాకమ్మ కుటుంబ సభ్యులు. దాతలకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనను వ్యతిరేకించే పార్టీలకు రాజకీయ సమాధి తప్పదు బీసీ నేత జూకంటే ప్రవీణ్ కుమార్



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 4 వుదయం ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం ఈనెల 6 నుండి 20వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే కులగణనలో అన్ని రాజకీయ పార్టీలు తమ మద్దతు ప్రకటించి కులగనలో భాగస్వామ్యం కావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కులగనణనను వ్యతిరేకించే పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటించి ఆయా పార్టీలను రాజకీయ సమాధి చేయడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. సోమవారం ఆయన రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించిన తర్వాత దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనన చేపడుతున్న చారిత్రాక నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలన్నారు. కులగణనలో భాగస్వామ్యం కావాలని బీసీలను చైతన్య పరుస్తూ 136 బిసికుల సంఘాలు, మేధావులు, విద్యార్థి, యువజనలు, ఉద్యోగులు ,మహిళలు భాగస్వామ్యం అయ్యేలా 15 రోజులపాటు అలంపూర్ నుండి అదిలాబాద్ వరకు కులగనన చైతన్య సదస్సులు నిర్వహించి కుల గణనలో లక్షలాదిమందిని భాగస్వామ్యం అయ్యేలా అవగాహన కల్పిస్తామన్నారు. కులగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రశ్నావళిలో తలెత్తిన సమస్యలను నివృత్తి చేయడానికి రాష్ట్రస్థాయిలో నోడల్ ఏజెన్సీని నియమించి ఒక టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలన్నారు. కులగనన ప్రక్రియ పూర్తయ్యే వరకు బీసీ సంఘాలు, కుల సంఘాలు, సామాజిక ఉద్యమకారులు, ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో కుల సంఘాల నేతలు వస్పరి సుధాకర్, బైరు పాండు, మాపు భాస్కర్, వస్పరి రవి, బాబు, సురేష్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి



యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి : నవంబర్ వుదయం ప్రతినిధి : సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని అడిషనల్ డిఆర్డిఓ, మండల స్పెషల్ ఆఫీసర్ గుర్రం సురేష్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే పై ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్3 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు సమగ్ర సర్వేను నిర్వహించి డాటా ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆరు అంశాలను పూర్తి వివరాలను సేకరించి నివేదికను అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ మాలతి, సూపర్డెంట్ జే వినోద్ రెడ్డి, టి ఓ టి రాజు, ఏవో శ్రీ ఉమా, ఉపాధ్యాయులు, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు సేవకు మారుపేరు

**-తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ.**



లక్షెట్టిపేట నవంబర్ 4: (వుదయం ప్రతినిధి): ఆర్యవైశ్యులు సేవకు మారుపేరని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని గుండపెద్ద కాశయ్య ఆర్యవైశ్య భవనంలో ఏర్పాటు చేసిన మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని 6మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆర్యవైశ్యుల సభ్యత్వ నమోదు కోసం నూతన కార్యవర్గం ముందుండి సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. మంచిర్యాల ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం జిల్లాలో నిరుపేద ఆర్యవైశ్యుల విద్య వైద్య ఖర్చుల కు సహకరించి ముందుండాలని ఆయన కోరారు. అనంతరం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లాలోని నిరుపేద ఆర్యవైశ్యులకు తన పదవీకాలంలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మంచిర్యాల జిల్లాలో రెండింతల సభ్యత్వ నమోదుకు తప్పనిసరి చేస్తానని తెలంగాణ రాష్ట్ర వైద్య మహాసభకు తెలియజేశారు. ప్రతి ఒక ఆర్యవైశ్య సోదరుడు తనకు సహకరించాలని కోరారు. అనంతరం ప్రధాన కార్యదర్శిగా చిలువేరు వైకుంఠం, మంచిర్యాల యువజన సంఘం జిల్లా అధ్యక్షునిగా బాల సంతోష్, ప్రధాన కార్యదర్శిగా బొద్దుకూరి రాజ్ కుమార్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలుగా నాగిశెట్టిజ్యోతి, ప్రధాన కార్యదర్శిగా నరేందుల సాహితి, వీఆర్వో గా కేశెట్టి వంశీ, లీగల్ అడ్వైజర్ గా నళినీకాంత్, పలువురు ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శి కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ,రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షులు నలమాస్ కాంతయ్య, గుండ పెద్ద కాశయ్య భవన స్థలదాత గుండ వీరేంద్ర దాస్, రాష్ట్ర నాయకులు ముక్త శ్రీనివాస్, గంప శ్రీనివాస్, రేణిగుంట్ల గణేష్ గుప్తా రేణిగుంట్ల శ్రీనివాస్, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు ఉప్పల శారద, కార్యదర్శి రాధ, మహిళా నాయకురాలు చిదా సదానందకుమారి, సుమారు 600 మంది ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మాలాధారణ ప్రారంభం

**- కార్తీక మాసం పురస్కరించుకొని 90మంది స్వాములు దీక్ష స్వీకరణ**
**- నేటి నుంచి అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభం**
**- ప్రతి ఏటలాగే, కార్తీకమాసం మొదటి సోమవారం నుంచి అయ్యప్ప స్వామి భక్తులకు అన్న ప్రసాద వితరణ**
**- మకర జ్యోతి వరకు అయ్యప్ప స్వాములకు నిత్యం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం**
**-కఠినమైన దీక్షను చేయాలి గురుస్వాములు**



వనపర్తి నవంబర్ 04(వుదయం ప్రతినిధి):కార్తీక మాసం పురస్కరించుకొని వనపర్తి జిల్లా పెబ్బేరు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల కాల దీక్ష ప్రారంభమైంది.ఈ కార్తీకమాసంలో 90 మంది స్వాములు మాలాధారణ స్వీకరించారు.కార్తీక మాసం సందర్భంగా ప్రతి ఏటలాగే,కార్తీకమాసం మొదటి సోమవారం నుంచి అయ్యప్ప స్వామి భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆలయంలో నిర్వహిస్తూ,అన్నపూర్ణ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి,గురుస్వాముల చేతులు మీదుగా స్వాములకు అన్నప్రసాద వితరణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు మాట్లాడుతూ కొత్తగా వేసిన స్వాములు అయ్యప్ప దీక్ష నియమాలు పాటించాలని,తెలియని నియమాలను గురుస్వాములతో తెలుసుకొని క్రమశిక్షణతో మెలుగుతూ,గురు స్వామికి అనుసంధానంలో ఉండాలని,ప్రతి చిన్న విషయం కూడా తెలుసుకోవాలని,కఠినమైన దీక్షను చేయాలని గురుస్వాములు తెలియజేశారు.ఈ కార్తీకమాసంలో ప్రారంభమైన అన్న ప్రసాద వితరణ జనవరి లో దర్శనమిచ్చాలన్నారు. మకర జ్యోతి వరకు అయ్యప్ప స్వాములకు నిత్యం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.అలాగే దీక్ష నియమాలు తెలియజేస్తూ కన్నెస్వామిగా ఉండే స్వామి నిత్యం స్వామి సేవలో ఉంటూ,స్వామి నామాన్ని జపిస్తూ మండల కాలం పాటు దీక్ష చేయాలని,కన్నె స్వామి సాక్షాత్తు అయ్యప్ప ప్రీతి అని గురుస్వాములు తెలియజేశారు. దసరా పండుగ నుంచి మండల కాలం పాటు ప్రారంభమైన దీక్ష నేటికీ 171 మంది అయ్యప్ప స్వామి దీక్షపరులయ్యారని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డే ఈశ్వర్(గురుస్వామి),పున్న.శ్రీనివాసులు, కర్నాటి శ్రీనివాస్ గౌడ్,మేకల ఎల్లయ్య, మధు(మోకానికి), కె.వెంకట్రాములు, సత్యానంద రెడ్డి, మిర్చి వెంకటేష్, దామోదర్, సత్యరెడ్డి, పండ్ల.రాజు,అనిల్ గౌడ్,విజయ్ తదితరులు! పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కు వినతి



వెల్దండ నవంబర్ 3 వుద యం ప్రతినిధ ) హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా %ూణుూఖ% రాష్ట్ర నాయకులు సంతోష్ మాట్లాడుతూ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, వెల్దండ మండల కేంద్రంలో గల బీసీ హాస్టల్ కు పెయింటింగ్ వేయించాలని, మినరల్ వాటర్ ఇంకా ఇతర సమస్యలన్నీ పరిష్కరించాలని, గిరిజన బాలికల కళాశాల హాస్టల్ చుట్టూ ప్రహరి గోడ నిర్మించాలని, హాస్టల్లో నాణ్యమైన భోజనం అందించాలని, వెల్దండ ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ ప్రహరీ గోడ కూడా నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో %ూణుూఖ% నాయకులు మల్లేష్ ,చింటూ హాస్టల్ విద్యార్థినిలు స్పందన, శైలజ, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా పోరాటాల తోనే ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం.

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



కొండపాక ,నవంబర్04(వుదయం ప్రతినిధి): ఎంతటి ప్రజా సమస్యలకైన ఎర్ర జెండా పోరాటాలతోనే పరిష్కారం చూపబడతాయని,పట్టుదల అంకితభావంతో సిపిఎం నిర్వహించే పోరాటాల్లో ప్రజలు కలిసి రావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజు కొండపాక మండల పరిధిలోకి అంకిరెడ్డి పల్లి సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ సురేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ గ్రామ శాఖ మహాసభ లో ఆముదాల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ నేడు ప్రభుత్వాలు మారినప్పటికి ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటున్నాయని ఏండ్ల తరబడి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ఇంకా సమస్యలు పెరుగుతున్నాయి. తప్ప తగ్గడం లేవన్నారు. ప్రజలు సంఘటితమై సిపిఎం నిర్వహించే పోరాటాల్లో పాల్గొని ప్రజా సమస్యలను సాధించుకోవాలని నేడు గ్రామంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అనేక కుటుంబాలకు రేషన్ కార్డులు లేక అర్హులైన వారందరికీ పెన్షన్లు అందక, చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు లేక దిక్కు తెలియని పరిస్థితుల్లో భవిష్యత్తుపై అయోమయ పరిస్థితుల్లో ఉన్నారన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఉన్న ప్రభుత్వాలు ఊదరగొట్టే మాటలతో అనేక ఆశలు పెట్టి కాలయాపన చేసారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందుఇచ్చిన హామీలను అమలు చేయడం లో విఫలం అయ్యింది అన్నారు. ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపినిచ్చారు. అంకిరెడ్డి పల్లి గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని గ్రామానికి సాగునీటీ కాలువలు తవ్వాలని డిమాండ్ చేశారు. అంకిరెడ్డి పల్లి నుండి దుద్దెడవరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, దుద్దెడలో అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయాలని అన్నారు. గ్రామంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, వ్యవసాయ భూముల సమస్యలు అనేకం పెండింగ్ లో ఉన్నాయని వీటన్నింటి పరిష్కారానికి పోరాటమే మార్గమని ప్రజల పక్షాన పోరాడేది సిపిఎం ఎర్రజెండేనని, ఈ ఎర్రజెండా పోరాటాలకు మద్దతు తెలుపుతూ ప్రజలు పోరాటాలకు సిద్ధమైన నాడే మన సమస్యలకు పరిష్కారానికి మార్గం లభిస్తుందని సమస్యలతో కూడిన ప్రజలంతా ఒక్కటై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది.

అనంతరం అంకిరెడ్డి పల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా తాటోజీ. రవీంద్ర చారిను, సోషల్ మీడియా ఇన్చార్జిగా సురేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్,మండల కమిటీ కార్యదర్శి అమ్ముల బాలనర్సయ్య,హమాలీ సంఘం నాయకులు జాలిగామ నర్సింగారావు, బర్మ కొమురయ్య,పోకల కనకయ్య,దూలం సత్తయ్య, జక్కుల. నర్సింలు, ఐలయ్య,బాలయ్య,నర్సింలు, గ్రామ పంచాయతీ వర్కర్స్ ఐలయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు అర్జీలను వేగంగా పరిష్కరించాలి



వనపర్తి నవంబర్ 04(వుదయం ప్రతినిధి):ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు జతదితరులు పాల్గొన్నారు.

## కుర్రారంలో యాదమ్మ కుటుంబానికి పాండవుల బసవరాజ్ గౌడ్ సాయం



. యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 4 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో ఇటీవల మరణించిన వడ్డే యాదమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాండవుల బసవరాజ్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పాండవుల బసవరాజ్ గౌడ్ ను అన్ని పార్టీల కార్యకర్తలు, ప్రజలు అభినందించారు.

## పంట నష్ట పరిహార డబ్బులు తక్షణమే చెల్లించాలి.

### సిపిఎం మండల కార్యదర్శి నంబూరి మధు.



బయ్యారం(వుదయం ప్రతినిధి)నవంబర్ 4.అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా పంట నష్టపరిహారం డబ్బులను తక్షణమే రైతులకు చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి నంబూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వంట నష్టపోయిన రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేశామని అక్టోబర్ నెలలో ప్రకటించిన నేటి వరకు పంట నష్టపోయిన రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి దసరా పండుగ రోజు రైతుల ఖాతాలోనే డబ్బులు జమ అయ్యాయని ప్రకటించి, నేటి వరకు కూడా రైతులకు డబ్బులు అందకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు దాష్టికంగా కనబడుతుందని ఆయన విమర్శించారు. పంట నష్టపోయిన రైతులకు అరా కొరాగా డబ్బులు వేసి చేతులు దులుపుకుందామని ప్రభుత్వం ఆలోచిస్తుందని అందువల్లనే మండలంలో 20 శాతం మంది రైతులకు కూడా పంట నష్టపోయిన డబ్బులు అందలేదని ఆయన అన్నారు.. రైతులు సంబంధిత అధికారులను పంట నష్టపరిహార డబ్బుల గురించి అడగగా డబ్బులు పడతాయని సమాధానం ఇస్తున్నారు తప్ప వెంటనే నష్టపరిహార డబ్బులు రైతులకు అందడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా మండలంలో నష్టపోయిన రైతుల ఖాతాల్లో పంట నష్టపరిహారం డబ్బులు జమ అయ్యే విధంగా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

## కుల గణన సర్వే పేరుతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఒక పూట మూసివేత సరికాదు

### టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి



కమలాపూర్ నవంబర్ 4 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కమలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలంలోని గూడూరు ప్రాథమిక పాఠశాలలో మండల కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వేను ఆహ్వానిస్తున్నామన్నారు. కులగణన సర్వేకు ప్రాథమిక పాఠశాలలోని మొత్తం ఉపాధ్యాయుల కు సర్వే విధులు అప్పజెప్పి మధ్యాహ్నం పాఠశాలలకు సెలవులు ఇవ్వడం వల్ల ప్రాథమిక పాఠశాలలో విద్యా ప్రమాణాలు పడిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత ,రెసిడెన్షియల్ పాఠశాలలో అదనంగా ఉన్న ఉపాధ్యాయుల సంఖ్యను గుర్తించి అన్ని పాఠశాలల యొక్క పని వేళలకు ఆటంకం కలగకుండా విధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవలం ప్రాథమిక పాఠశాలలోని మొత్తం ఉపాధ్యాయులను ఉపయోగించుకొని సగం పూట సెలవు ఇవ్వడం వల్ల రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించడంలో తల్లిదండ్రులు వెనకడుగు వేసే ప్రమాదం ఉన్నదని అన్నారు. ఇటువంటి నిర్ణయాలు ప్రైవేటు పాఠశాల లకు ఊతమిచ్చే విధంగా ఉన్నాయన్నారు.

టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ముత్యాల రఘుపతి గారు మాట్లాడుతు ప్రభుత్వము పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల అన్ని రకాల బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న డీ.ఏ లు అన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని , సమగ్రశిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగుల ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కమలాపూర్ టి పి టి ఎఫ్ మండల బాధ్యులు లకుం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రగిరి లక్ష్మయ్య ,ఉజ్జేతుల రాజు , వెంగళ చంద్రమౌళి,నిగ్గుల బిక్షపతి,పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ లకుం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనలో పెద్ద ఎత్తున పాల్గొని బీసీల హక్కులను కాపాడుకోవాలి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 04(వుదయం ప్రతినిధి)

కుల గణనలో పెద్ద ఎత్తున పాల్గొని, బీసీల హక్కులను కాపాడుకోవాలని భూపాలపల్లి బీసీ సంక్షేమ సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమనాథుని సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా కుల గనణ ప్రారంభంలో భాగంగా బిసి కులాల చెందిన ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు, యువజనులు ఉద్యోగులు, బిసి కులాల మేధావులు, వివిధ కులాల సంఘాల నాయకులు,కుల గణనలో పెద్ద ఎత్తున పాల్గొని, బీసీల హక్కులను కాపాడుకోవాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణనలో 139 బిసి కులాలకు చెందిన ప్రజలు ఎక్కడికక్కడ తమతమ కులాల జనాభా లెక్కల వివరాలను ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లకు సమగ్ర కులాల సమాచారం అందజేయడం ద్వారా జనాభాలో అధిక శాతం బీసీలు భవిష్యత్తులో అనేక రకాలైన ఉపయోగాలు ఉంటాయని, విద్య, వైద్య, ఉపాధి రంగాలతో పాటు రిజర్వేషన్లు రాజకీయంగా ఎదుగుదలకు ఉపయోగపడే ఈ కులగనన విజయవంతం చేయాలని కోరారు.

## భవిష్యత్ ఎలక్ట్రిక్ వాహనాలదే

### ఇంపాక్ట్ ట్రైనర్స్ కొంగల నరసింహులు,



లక్షెటిపేట నవంబర్ 4: (వుదయం ప్రతినిధి) రానున్న భవిష్యత్ ఎలక్ట్రిక్ వాహనాలదే అని ఇంపాక్ట్ ట్రైనర్స్ కొంగల నరసింహులు అన్నారు. సోమవారంమున్సిపాలిటీలోని కళాంజలి ఫంక్షన్ హల్ ల్లో కార్తికేయ ఈ-బైక్స్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ వాహనాల గురించి అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఇంపాక్ట్ ట్రైనర్స్ కొంగల నరసింహులు, జెట్టి కృష్ణ, సూరారం ప్రశాంత్ మాట్లాడుతూ....


.రానున్న భవిష్యత్తు అంత ఎలక్ట్రిక్ వాహనాలదేనని అన్నారు. రాబోవు కాలంలో ఈ-బైక్స్ వేగంగా అభివృద్ధి చెందుతుందని, దేశ జనాభాలోమూడు వంతుల జనాభా అనారోగ్యకరమైన గాలి, శబ్ద కాలుష్యానికి గురవుతున్నారని వీటిని ఎదుర్కొనడానికి ప్రభుత్వాలు ఎంత ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పరిశుభ్రమైన రవాణాకు మారుడంలో ప్రజలు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. వీటికి ఎలక్ట్రిక్ బైకులు అనుకూలమైన పరిష్కారాన్ని అందిస్తున్నాయని తెలిపారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను దృష్టిలో ఉంచుకుని ఈ-బైక్ లు సామాన్యులకు కుడా అందుబాటు ధరలో ఉండే విధంగా కంపెనీ తయారు చేయడం జరిగిందని అన్నారు. పర్యావరణహితానికి ఎలక్ట్రిక్ వాహనాల ప్రాధాన్యత పేరిగిందని గత కొంతకాలంగా విద్యుత్ వాహనాల వినియోగం విరివిగా పెరిగిందని అన్నారు. దీనికితోడు ప్రభుత్వాలు సైతం వీటిపై ద్రుష్టి పెట్టాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల శ్రీశైలం, కూకట్ల రాజ్ కుమార్ యాదవ్, పెంచాల జమున తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేపై సిబ్బందికి బయ్యారం తహశీల్దార్ దిశానిర్ధేశం.




బయ్యారం(వుదయం ప్రతినిధి)నవంబర్ 4.బయ్యారం మండలంలో సమగ్ర సర్వేపై సోమవారం ప్రభుత్వఉపాద్యాయులకు ,పంచాయతీ ,వెలుగు ,అంగన్ వాడి సిబ్బందికి తహశీల్దార్ బి.విజయ్ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే లో కుల,ఆర్థిక,సామాజిక ఇతర అంశాలపై సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. సర్వేలో తీసుకోవల్సిన అంశాలను దృష్టిలో పెట్టుకొని విధులు నిర్వహణలో అలసత్వం లేకుండా ఈ నెల 24 వరకు ఒక్కో ఎమ్యూనేటర్ 150 కుటుంబాల కు సర్వే చేయాలని కోరారు. మండలం సర్వే ప్రశాంతంగా నిర్వహించి,విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయలక్ష్మి , ఎమ్ఇఓ దేవేంద్రాచారి,పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## 17 సంవత్సరాల హైజంప్ విభాగంలో అసజ్ఞ రెండవ స్థానం..



కోరుట్ల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) కరీంనగర్లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని బతికి రసజ్ఞ హై జంప్ 17 సంవత్సరాల విభాగంలో రెండవ స్థానాన్ని సాధించి రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించింది పెట్టి అర్హత సాధించిన విద్యార్థిని బత్తికి రసాజ్ఞను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంటాల నవీన్ వ్యాయామ ఉపాధ్యాయులు బందేల శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం తోటి విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి రసజ్ఞను అభినందించారు

## నిరుపేద కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి నవంబర్ 4 (వుదయం ప్రతినిధి):మండలం మహబూబ్ నగర్ గ్రామానికి చెందిన పెండ్లి సంపత్ భార్య పెండ్లి సుజాత అనారోగ్యంతో ఇటీవల మరణించగా నిరుపేద కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలువాలని ఉద్దేశంతో నిరుపేద ప్రజలకు నేనున్నానని భరోసా కల్పిస్తూన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్న పరుపాటీ శ్రీనివాసరెడ్డి పెండ్లి సుజాత కుటుంబ సభ్యులు ఎప్పుడూ రుణపడి ఉంటారని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ మీడియాతో తెలియజేశారు. ఆ కుటుంబానికి మాజీ సర్పంచు గాదె హేమలత రవీందర్ రెడ్డి చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోపెండ్లి కొమ్మరెడ్డి, గూడ కొమ్మరెడ్డి, పెంతల సంతోష్ రెడ్డి, పెండ్లి మొగిలి, ఎర్ర యాకూబ్ రెడ్డి, చిన్నబోయిన వెంకన్న పెంతల భూపాల్, గాదె ఎల్లారెడ్డి, పెండ్లి భూపాల్, గజవెల్లి ప్రసాద్, కోల సంపత్, మహమ్మద్ యూసుఫ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

